**అమృత్‌కిరణ్ కథల పోటీలో ప్రత్యేక బహుమతి (రూ. 500/-) పొందిన కథ**

# సంస్కారం

-టి. రాఘవేంద్రరావు

గ్రీష్మం

మండిపోతున్న ఎండలు.

పగలు రైలు ప్రయాణం తప్పనిసరి అయింది. గుంతకల్లు నుంచి మార్కాపురం వెళ్ళాలి. బయల్దేరాడు రాజు.

అడవులు, కొండలు రైలుకేం అడ్డంకి. శ్రీశ్రీ పద్యంలా దూసుకుపోతోంది రైలు. రైలు మార్గానికి ఇరువైపులా నెరియలు పడ్డనేల. ద్రోణాచలంలో రైలు ఆగింది. ద్రోణాచలం ఉన్న బోర్డు చదవగానే ఎందుకో చలంగారు జ్ఞాపకం వచ్చారు.

రైలు ప్రయాణం ఆనందంగా ఉంది. ఎంతో సందడి. అందమైన మొహాలు. పూల వాసన, కేరింతలు, కేకలు అన్ని వయసు వాళ్ళూ కలసి చేసే ఉమ్మడి ప్రయాణం.

ద్రోణాచలంలో రైలు ఆగింది. ఎక్కే ప్రయాణీకులు ఎక్కుతున్నారు. దిగేవారు దిగుతున్నారు. తలుపువైపే చూస్తూ కూచున్నాడు రాజు. తొక్కిసలాట తగ్గింది.

ఓ అమ్మాయి కంపార్టుమెంటులోకి వచ్చి గుమ్మం దగ్గర నిలబడింది. కింద అయిదారుగురు యువకులు నుంచున్నారు. ఆ అమ్మాయితో పాటు ఏవేవో జోకులేసుకుంటూ కేరింతలు కొడ్తున్నారు.

"మళ్ళీ ఎప్పుడొస్తారు." అంటున్నారు యువకులు.

"వెంటనే రావాలి" అన్నారు మిగిలిన వాళ్ళు.

"మనీషా, ఇదిగో డబ్బు"

ఒక యువకుడు కవర్ అందించాడు.

రైలు కదిలింది. స్టేషన్ దాటాక ఇటు తిరిగి లోపలకు వచ్చి సీటు కోసం చూస్తోనుంచుంది.

అమ్మాయి సన్నగా పొడుగ్గా వుంది. చామనఛాయ. కనుముక్కు తీర్చు పొందికగా ఉంది. మొహంలో చెప్పలేని ఆకర్షణ.

ఆ యువకులు పిలవటంవల్ల రాజు ఆ అమ్మాయి పేరు మనీష అని తెలుసుకున్నాడు.

ఆ అమ్మాయి సీటు కోసం చూస్తూ రాజు పక్కన కూర్చుంది. రాజు కాస్త పక్కకు జరిగాడు.

"ఇబ్బందిగా ఉందా." అంది.

"లేదు. మీకు ఇబ్బంది కలక్కుండా కాస్త పక్కకు జరిగాను."

"మీరెందాకా" అంది.

"మార్కాపురం. మీరూ"

"గుంటూరు."

"స్నేహితులను చూట్టానికి వెళ్తున్నాను." అన్నాడు.

"నేనూ అంతే. ద్రోణాచలం అందుకే వచ్చాను. స్నేహం ఎంత గొప్పదండోయ్. ఇంత శ్రమ, ఖర్చు భరించి వెళ్తున్నారా?" అరమరికలు లేకుండా స్వేచ్ఛగా మాట్లాడగలుగుతోంది మనీష.

ఆ అమ్మాయి మనస్తత్వం నచ్చింది రాజుకు. అయితే ఆ యువకుల ముందలా కేరింతలు, కేకలు డబ్బు తీసుకోవటం, అంతా అనుమానంగా ఉంది రాజుకు.

అలా అనుమానించి నందుకు ఒక నిమిషం సిగ్గుపడ్డాడు.

'వాళ్ళంతా స్నేహితులా?"

"ఏం మగస్నేహితులుండకూడదా" అంది నవ్వుతూ.

"అది కాదండోయ్. ఊరికే అడిగాను."

"వాళ్ళంతా మా అన్నయ్య స్నేహితులు. నేను గుంటూరులో నర్స్ ట్రెయినింగ్ చదువుతున్నాను."

గుంతకల్లునుంచి ఎదుట బెంచీలో ఒక వ్యక్తి ప్రయాణం చేస్తున్నాడు. అతన్ని గుంతకల్లులో యధాలాపంగా చూశాడు రాజు. అతను తమవైపే చూస్తున్నాడు.

రాజు అతని వైపు చూశాడు.

"నమస్కారం మేష్టారూ. మీరు డాక్టరు మోహన్‌రావుగారి స్నేహితులుకదా." అన్నాడు.

"అవును."

"నా పేరు చంద్రం. అక్కడ 'ఇంజనీరింగ్ శాఖలో పనిచేస్తున్నాను."

రాజు మౌనంగా ఉన్నాడు.

"మోహన్‌రావు దగ్గరికి వచ్చినప్పుడల్లా మిమ్మల్ని చూసేవాణ్ణి. మీకు జ్ఞాపకం ఉందా" అన్నాడు.

రాజు మర్యాద కోసం "ఆ చూసినట్టే ఉంది." అన్నాడు.

"నేను గిద్దలూరులో దిగాలి" అంటూ మనీష వేపు చూశాడు.

రాజుతో మాట్లాడుతున్నాడే కాని అతని చూపులన్నీ మనీషవైపే ఉన్నాయి. ఆ చూపుల్లో ఏదో వక్రత కనిపించింది రాజుకు.

నంద్యాల స్టేషన్‌లో రైలు ఆగింది.

"ఇక్కడ టిఫిన్ చాలా బావుంటుంది. మీరు రండి" అంటూ లేచాడు.

"ఆకలిగా లేదు."

"కాఫీ బహురుచిగా ఉంటుంది సార్."

కాఫీ అనగానే తాగాలనిపించి దిగాడు రాజు.

ఇద్దరూ టిఫిన్ రూము దగ్గరికి వెళ్ళారు. అతను నీళ్ళ కుళాయి వైపు దారి తీశాడు. రాజు కాఫీ కోసం కౌంటర్ దగ్గరికి వెళ్ళాడు.

కాఫీ కప్పు తీసుకుని అతనికోసం చూశాడు.

అతను కనిపించలేదు.

కాఫీ తాగి కంపార్టుమెంటులోకి ఎక్కాడు.

సీటులో వెళ్ళి కూర్చున్నాడు.

ఒకసారి మనీషవైపు చూశాడు.

ఆ అమ్మాయి కళ్ళు ఎర్రగా ఉన్నాయి. చంద్రంవైపు చూశాడు. అతని మొహం నల్లబడి ఉంది.

నంద్యాలలో చాలామంది దిగారు.

పెట్టెలో జనం సంఖ్య బాగా తగ్గిపోయింది. రైలు కదిలింది.

"పొరబాటు చేశాను. మీకు కాఫీ తెచ్చినా బావుండేది." అన్నాడు రాజు మనీషవైపు చూస్తూ.



"ఫరవాలేదులెండి. నాకు తాగాలని లేదు." మనీషవైపు చూశాడు రాజు. ఆమె కళ్ళలోని ఎర్ర దనం కాస్త తగ్గింది. నల్లమల అడవులు గుండా రైలు పోతోంది. కొండలు, లోయలు, ఎత్తైన వంతెనలు.

కిటికీ లోంచి చూశాడు అడవులు. నిర్మానుష్యమైన అడవులు. గంభీరంగా, దట్టంగా ఉన్నాయి. ఇలాంటి చోటుచూసే బహుశా కృష్ణశాస్త్రి ఈ అడవిలో దాగిపోనా అని రాసుంటాడనుకున్నాడు.

మనీష కిటికీలోంచి చూస్తోంది.

అడవులు ఆమెనుకూడా ఆకర్షించాయ్.

బిడియం లేకుండా మాట్లాడడం ఆమె లక్షణం కాబోలు. క్షణమాత్రం అనుమానించినందుకు పాప. సిగ్గు ముంచుకొచ్చాయ్.

"ఈ రూట్‌లో ప్రయాణం బాగా ఉత్సా. బాగా ఉంటుంది" అంటూ రాజు వైపు తిరిగి అంది మనీష.

రాజు భావుకుడు. అప్పుడే ఊహల ఊయల పైన ఊగుతున్నాడు. చంద్రం వాళ్ళిద్దరి వైపు గుర్రుగా చూస్తున్నట్టు అనిపించింది రాజుకు. ఎదుటి బెంచీ ఖాళీగా ఉంటే చంద్రం అటు తిరిగి పడుకున్నాడు.

గిద్దలూరు వచ్చేసింది.

చంద్రం "వస్తాను మాష్టారూ" అంటూ దిగిపోయాడు.

దిగేముందు మనీషను కోపంగా చూశాడు. రాజుకు అర్థం కాలేదు.

గిద్దలూరు దాటేసరికి చీకటి పడుతోంది.

కట్టెల మోపులతో మనుషులు ప్రవేశించారు.

రైలు పెట్టె కిటకిటలాడిపోయింది.

కంభంలో దిగిపోయారు వాళ్ళు. ఎవ్వరూ ఎక్కలేదు.

ఏకాంతమూ, మనీష.

"నాకు నిద్దరొస్తూంది." అంటూ పడుకుంది రాజు పక్కనే.

ఎదుటి బెంచీ ఖాళీగా ఉంది. పడుకోవచ్చు కానీ పడుకోలేదు. తన పక్కనే మేను వాల్చింది.

రాజు ఒదిగి కూచున్నాడు. మధ్యాహ్నపు ఎండవేడిమికి ప్రయాణం, అలసిపోయి కళ్ళు మూసుకున్నాడు. పది నిమిషాల తరువాత కళ్ళు తెరిచాడు. ఎప్పుడు జరిగిందో మనీష... రాజు ఎడమ తొడమీద తల ఆన్చింది. నిద్రపోతోన్న మనీషవైపు చూశాడు.

రాజులో, కల్లోలం.

కిటికీలోంచి గుడ్డివెన్నెల మనీషమొహం

## లావు తగ్గాలంటే?



బాగా లావుగా ఉన్నప్పుడు బరువు తగ్గాలంటే ఏదైనా ఓ 'మల్టీ స్టారర్-- సినిమాకి డైరెక్ట్ చేస్తే సరిపోతుంది అంటాడు దర్శకుడు ముకుల్ ఆనంద్.

అనిల్‌కపూర్, షారూఖ్‌ఖాన్, జాకీష్రాఫ్‌లతో సుభాష్‌ఘయ్ నిర్మిస్తున్న 'త్రిమూర్తి-- చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న ముకుల్ 'నేను మరో ఐదు కిలోలు బరువు తగ్గాల్సి, ఉంది. అది రాబోయే షూటింగ్ షెడ్యూల్‌లో జరిగిపోతుంది లెండి-- అని నవ్వుతున్నాడు. ముగ్గురు బడా హీరోలతో షూటింగంటే అంత తలనొప్పున్న సంగతి వేరే చెప్పాలా.

-మౌర్య.

మీద పడుతోంది. రాజు పరీక్షగా చూశాడు. విశ్వనాథ్ వర్ణన జ్ఞాపకం వచ్చింది.

"ఎవడో మహాశిల్పి చెక్కిన నల్లని రాతి శిల్పం"

అప్రయత్నంగా రాజు చేతులు పైకి లేచాయ్.

ఆమె ముంగురుల్నీ చెంపల్నీ స్పృశించాలనిపించింది. మనీష కొద్దిగా కదిలింది.

కావాలని తన తొడమీద తలపెట్టుకు పడుకుందో, నిద్రలో పొరపాటున పడుకుందో.

రాజులో అలజడి.

తమాయించుకోలేక పోయాడు.

మనస్సులో కలవరం. సంఘర్షణ.

మనస్సు చెదిరిపోయింది.

ఒక నిట్టూర్పు అప్రయత్నంగా వెలువడింది.

మార్కాపురం సమీపిస్తోంది.

మనీష లేచి కూచుంది.

"బాగా నిద్రపోయాను" అంది.

తన తొడమీద తలపెట్టుకు పడుకున్నందుకు 'సారీ' కూడా చెప్పలేదు. ఏమిటి మనీష ఉద్దేశం. చటుక్కున ఓ చీటీ తీసి రాజుకు చూపించింది. సన్నని వెలుగులో చదివాడు.

"గిద్దలూరులో దిగిపోండి. ఓ రాత్రి ఉండిపోయి మళ్ళీ పొద్దున్నే వెళ్ళొచ్చు." అని ఆ చీటీలో ఉంది.

"మీశిష్యుడు. 'మాష్టారూ' అని పిలిచాడే అతను మీరు నంద్యాలలో కాఫీ కోసం దిగినప్పుడు ఈ చీటీ ఇచ్చాడు. 'రాస్కెలు' అంటూ మొహం మీద తిట్టాను." అంది.

అందుకే అతను మనీషవైపు కోపంగా చూసి దిగిపోయాడు.

మనీష కలుపుగోలుతనం, స్వేచ్ఛగా తనతో మాట్లాడడం చంద్రాన్ని రెచ్చగొట్టాయి.

సంస్కారం లేకపోవడం వల్ల దురూహతో ప్రవర్తించాడు చంద్రం.

రాజు గట్టిగా గాలిపీల్చుకున్నాడు.

పొరబాటు మనిషికి సహజం. ఒంటరిగా ఉన్న స్త్రీ పట్ల లోకంతీరే అంత. తను కూడా క్షణ కాలం చలించిపోయాడు కదా.

సంస్కారంఅంటే నిగ్రహం కాబోలు.

"ఏమిటి ఆలోచిస్తున్నారు." అంది మనీష.

"మీ ఒడిలో తలపెట్టుకు పడుకుంటే మా అన్నయ్య ఒడిలో తల పెట్టుకు పడుకున్నట్టు ఉంది" అంది.

రాజు నిర్ఘాంతపోయాడు.

ఒక అమ్మాయి మంచుకొండ లాంటిది. అగ్ని పర్వతం లాంటిది.

చంద్రం నిగ్రహం కోల్పోయాడు.

ఎక్కడో మనిషి మననుమూలలో సంస్కారం ఉంటుంది.

అది గుభాళించినప్పుడు మనిషి సంస్కారిగా ప్రవర్తిస్తాడు.

మార్కాపురంలో దిగిపోయాడు.

జనం ఎక్కారు.

రైలు కదిలింది. కిటికీలోంచి చెయ్యి ఊపుతూ ఉంది మనీష.

రైలు కనుచూపు మేర దాటిపోయింది. స్టేషన్ బయటికి వచ్చాడు.

స్వచ్ఛమైన చల్లగాలి అతన్ని ఆప్యాయంగా తాకింది.

★


43/195 - 2,
ఎన్.ఆర్. పేట్,
కర్నూలు.





పుట్టింది : అనంతపురంలో
విద్యార్హతలు : ఎం.ఎ.,(ఇంగ్లీష్-లిట్)
వృత్తి : ఆదోని డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పాతికేళ్ళుగా ఉద్యోగం.
ప్రస్తుత నివాసం : కర్నూలు


వివిధ పత్రికలలో అనేక కథలూ, సారస్వతవ్యాసాలూ, గేయాలూ ప్రచురించబడ్డాయి. ఇతర భారతీయ భాషలలోకి కథలు, నవలలు అనువదించబడి ప్రచురించబడ్డాయి.

'రాయలసీమలో హింస' అనే నా కథకి ఇటీవల ఆంధ్రప్రభ వారు నిర్వహించిన కథల పోటీలో బహుమతి లభించింది!


అడ్రస్: : టి.రాఘువేంద్రరావు,
ఇ.నం.43/195-సి,
ఎన్.ఆర్.పేట్,కర్నూలు.